## సామాన్యుల నడ్డి విరిచిన కేంద్రం

- వంట గ్యాస్‌పై రూ.50 పెంచడం పట్ల ఆందోళన వ్యక్తం చేసిన మంత్రి పువ్వాడ అజయ్ కుమార్

3వ పేజీలో..



keratam.in www.digital.keratam.in
కెరటం
డిజిటల్ విప్లవం
గురువారం 02, మార్చి 2023 తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ గుర్తింపు పొందిన మీడియా సంస్థ

# విద్యా ప్రమాణాల పెంపునకు చర్యలు చేపట్టాలి

### కలెక్టర్ వీపీ.గౌతమ్

(ఖమ్మం-కెరటం న్యూస్) :

విద్యా ప్రమాణాల పెంపుకు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. బుధవారం ఐడిఓసిలోని సమావేశ మందిరంలో మండల విద్యాధికారులు, పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, తొలిమెట్టు నోడల్ అధికారులతో తొలిమెట్టు, పదో తరగతి పబ్లిక్ పరీక్షలు, క్రీడా గ్రాంట్ వినియోగం, పదో తరగతి విద్యార్థులకు స్నాక్స్, పాఠశాల నిర్వహణ కమిటీలకు చెల్లింపులు, అభ్యాస దీపికల పంపిణీ తదితర అంశాలపై జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, నిర్దేశిత లక్ష్యాల సాధనకు ప్రధానోపాధ్యాయులు వ్యక్తిగత శ్రద్ధ తో కృషి చేయాలన్నారు. జిల్లాలో ప్రాథమిక పాఠశాలల విద్యార్థుల విద్యా ప్రమాణాల పెంపుకు చేపట్టిన తొలి మెట్టు కార్యక్రమంలో సూచించిన స్వల్పకాలిక లక్ష్యాలను ప్రతి ఒక్క విద్యార్థి సాధించేలా కార్యాచరణ చేయాలన్నారు. ఫిబ్రవరి మాసాంతానికి ఏర్పరచిన లక్ష్యం ప్రతి ఒక్క విద్యార్థి అందుకోవాలన్నారు. వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని, అదనపు తరగతులు తీసుకొని, వారి విద్యా ప్రమాణాలు పెంపొందించాలని ఆయన తెలిపారు. తరగతి గదిలో సంభాషణ ఇంగ్లీషులోనే చేయాలని, దీంతో పిల్లలకు ఇంగ్లీష్‌లో మాట్లాడడం సులువుగా వస్తుందన్నారు. మిగతా 2లో..





# గ్యాస్ ధరల పెంపును వ్యతిరేకించండి

### బీఆర్ఎస్ శ్రేణులకు తాతా మధు సూదన్ పిలుపు

(ఖమ్మం బ్యూరో-కెరటం న్యూస్) :

కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం గృహ అవసరాల సిలిండర్, కమర్షియల్ సిలిండర్ ధరలను భారీగా పెంచటాన్ని తీవ్రంగా వ్యతరేకించాలనీ, గ్యాస్ ధరల పెంపుకు నిరసన కార్యక్రమాలు చెపట్టాలని తాతా మధు సూదన్ కోరారు. ఈ మేరకు బుధవారం మీడియాకు ఒక ప్రకటన విడుదల చేశారు. 2014 లో మోడీ ప్రభుత్వం రాకముందు రూ. 400 రూపాయలు ఉన్న సిలిండర్ ధర ఈరోజు రూ.1160ని దాటి రూ.1200 లకు చేరుకుందని విమర్శించారు. పెరుగుతున్న సిలిండర్ ధరలపైన ప్రజలకు అనేక కష్టాలు ఎదురవుతున్నాయని అన్నారు. పెరుగుతున్న సిలిండర్ ధరలు, నిత్యవసర సరుకుల పెరుగుదల వలన ప్రజలు అనేక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని గుర్తుచేశారు. ప్రజలను కష్టాలు, కడగండ్ల పాలు చేస్తున్న మోడీ మిగతా 2లో..



## రేవంత్ రెడ్డి సభపై దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం..

- ప్రధాన ప్రతిపక్ష పార్టీపై దాడి అప్రజాస్వామికం
- పోలీసుల సమక్షంలోనే జరగడం శోచనీయం..
- దాడులకు పాల్పడిన వారిని ప్రభుత్వం కఠినంగా శిక్షించాలి
- సీఎల్పీ నేత భట్టి విక్రమార్క

(ఖమ్మం-కెరటం న్యూస్):



టిపిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డి భూపాలపల్లిలో మంగళవారం నిర్వహించిన హాత్ సే హాత్ జోడో కార్నర్ మీటింగ్ సభపై బిఆర్ఎస్ కార్యకర్తలు పాల్పడిన దాడిని సీఎల్పీ నేత భట్టి మిగతా 2లో..

## అంగన్వాడీ వర్కర్లకు పెంచిన వేతనాలు అమలు చేయాలి

- ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి
- రిటైర్మెంట్ బెనిఫిట్స్ కల్పించాలి
- 3 రోజుల రాష్ట్రవ్యాప్త సమ్మెలో తొలిరోజు సక్సెస్
- పాల్గొన్న యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి.జయలక్ష్మి

2వ పేజీలో..



## యాదాద్రికి సత్వరమే పర్యావరణ అనుమతులివ్వాలి

- రూ.20వేల కోట్లకు పైగా ఖర్చుతో 64.20శాతం పనులు పూర్తి
- సీఎం కేసీఆర్ దూరదృష్టితో యాదాద్రి విద్యుత్ కేంద్రం నిర్మాణం
- ఎంపీ నామ నాయకత్వంలో కేంద్ర పర్యావరణ శాఖ అదనపు కార్యదర్శి తన్మయ్ కుమార్‌తో బీఆర్ఎస్ ఎంపీలు భేటీ

2లో

## విద్యా ప్రమాణాల పెంపునకు
# చర్యలు చేపట్టాలి

(మొదటిపేజీ తరువాయి..)

మన ఊరు-మన బడి కార్యక్రమం క్రింద పూర్తయిన పనులకు నిధులు విడుదల అయ్యాయని, పాఠశాల నిర్వహణ కమిటీలకు వెంటనే చెల్లింపులు జరిగేలా చర్యలు తీసుకోవాలన్నారు. పనులు పూర్తయిన పాఠశాలల్లో పెయింటింగ్ పనులు చేపట్టి, పూర్తి చేయాలని అన్నారు. ప్రధానోపాధ్యాయులు మన ఊరు-మన బడి కార్యాక్రమ బాధ్యతలు తీసుకోవాలని అన్నారు. అన్ని పాఠశాలల్లో పదో తరగతి విద్యార్థులకు స్నాక్స్ అందించాలని ఆయన తెలిపారు. పదో తరగతి గత సంవత్సర ఫలితాలు, ఈ సంవత్సరం ప్రి ఫైనల్ ఫలితాలపై పాఠశాలల వారిగా కలెక్టర్ సమీక్షించారు. వంద శాతం ఉత్తీర్ణత సాధించేలా కార్యాచరణ చేయాలన్నారు. ఫలితాల్లో వెనుకబడిన పాఠశాలలపై అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలని, సందర్శనలు చేసి పర్యవేక్షణ చేయాలని ఆయన తెలిపారు. వెనుకబడిన విద్యార్థులను దత్తత తీసుకొని, ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. అభ్యాస దీపికల పంపిణీ వంద శాతం చేయాలన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులతో సమావేశం నిర్వహించాలన్నారు. క్రీడా గ్రాంట్ పాఠశాలలకు మంజూరు అయినట్లు, క్రీడలకు సంబంధించి ఆయా పాఠశాలల్లోని విద్యార్థుల ఆసక్తిని బట్టి క్రీడాపరికరాల కొనుగోలు చేయాలన్నారు. క్రీడా గ్రాంటును ఇతర అవసరాలకు వాడొద్దని కలెక్టర్ తెలిపారు. పాఠశాలల్లో ఆన్యువల్ డే, హాస్టళ్లలో హాస్టల్ డే నిర్వహణకు చర్యలు తీసుకోవాలని ఆయన అన్నారు. విద్యతో పాటు విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి అదనపు పాఠ్య ప్రణాళికలు రూపొందించి అమలు చేయాలన్నారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ స్నేహాలత మొగిలి, జిల్లా విద్యాధికారి సోమశేఖరశర్మ, ఇఇ నాగ శేషు, మండల విద్యాధికారులు, ప్రధానోపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## గ్యాస్ ధరల పెంపును
# వ్యతిరేకించండి

(మొదటిపేజీ తరువాయి..)

పాలన పై, బీజేపీ నాయకత్వం లోని కేంద్ర ప్రభుత్వాన్ని నిలదీస్తూ ఈ నెల మూడో తేదీన రాష్ట్రవ్యాప్తంగా ఎక్కడికక్కడ పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలను చేపట్టాలని పిలుపు నిచ్చారు. బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఇచ్చిన పిలుపును జయప్రదం చేయాలని బీఆర్ఎస్ జిల్లా శ్రేణులకు విజ్ఞప్తి చేశారు.

కేంద్ర ప్రభుత్వం ప్రజల కష్టాలను పట్టించుకోకుండా ధరలను దుర్మార్గంగా పెంచుతున్న తీరును మీడియా ద్వారా ప్రజలకు చేరేలా చూడాలని జిల్లా బీఆర్ఎస్ పార్టీ శ్రేణులకు తాతా మధు సూదన్ విజ్ఞప్తి చేశారు. ఒకవైపు ఉజ్వల స్కీం పేరుతో మాయమాటలు చెప్పిన బిజెపి ప్రభుత్వం ఈరోజు భారీగా సిలిండర్ ధరలను పెంచుతున్నదనీ, పేదవారిని సిలిండర్ గ్యాస్ కు దూరం చేస్తున్నదని విమర్శించారు. ఉజ్వల స్కీం లో ప్రధానమంత్రి మోడీ చేతుల మీదుగా లబ్ధి పొందిన మొదటి మహిళా సైతం నేడు సిలిండర్ ను కొనలేక కట్టెల పొయ్యిపై వంట చేస్తున్నదని ఎద్దేవా చేశారు. కేంద్ర ప్రభుత్వం అడ్డగోలుగా పెంచిన సిలిండర్ ధరలను వెంటనే తగ్గించాలని డిమాండ్ చేస్తూ జిల్లా వ్యాప్తంగా ఎక్కడికక్కడ పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు చేపట్టి పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపును విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు.

## రేవంత్ రెడ్డి సభపై దాడిని తీవ్రంగా
# ఖండిస్తున్నాం..

(మొదటిపేజీ తరువాయి..)

విక్రమార్క బుధవారం తీవ్రంగా ఖండించారు. ప్రధాన ప్రతిపక్ష కాంగ్రెస్ పార్టీపై జరిగిన దాడి ఆప్రజాస్వామికమని పేర్కొన్నారు. ప్రజాస్వామ్యంలో ప్రతి రాజకీయ పార్టీ తమ అభిప్రాయాలను స్వేచ్ఛగా వెల్లడించుకునే హక్కు భారత రాజ్యాంగం ఇచ్చిందన్నారు. భౌతిక దాడులకు పాల్పడే సంస్కృతి ప్రజాస్వామ్యంలో మంచిది కాదన్న విషయాన్ని అధికార పార్టీ నాయకులు గ్రహించాలన్నారు. దాడులకు పాల్పడిన వారిని చట్టపరంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. పోలీసుల సమక్షంలోనే కాంగ్రెస్ కార్యకర్తలపైన దాడి జరగడం శోచనీయమని పేర్కొన్నారు. అధికార పార్టీకి పోలీసులు పక్షపాతిగా వ్యవహరించినట్లు భూపాలపల్లిలో కాంగ్రెస్ సభపై జరిగిన దాడి కనిపిస్తున్నదన్నారు. ప్రజాస్వామ్యంలో ఎవరికి అధికారం శాశ్వతం కాదనే విషయాన్ని పోలీసులు గ్రహించాలని సూచించారు. పోలీసులు నిష్పక్షపాతంగా విధులు నిర్వహించడం సమాజానికి మంచిది అని అన్నారు.

## యాదాద్రికి సత్వరమే పర్యావరణ
# అనుమతులివ్వాలి

(న్యూఢిల్లీ / హైదరాబాద్ / ఖమ్మం-కెరటం న్యూస్):

తెలంగాణలోని నల్గొండ జిల్లా దామరచర్ల మండలం వీర్లపాలెంలో యుద్ధ ప్రాతిపదికన శరవేగంగా నిర్మితమవుతున్న యాదాద్రి థర్మల్ విద్యుత్ కేంద్రం పనులు 64.20 శాతం పూర్తయిన నేపథ్యంలో వెంటనే పర్యావరణ అనుమతులు మంజూరు చేయాలని బీఆర్ఎస్ లోక్ సభా పక్ష నేత, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు, రాజ్యసభ సభ్యులు దివికొండ దామోదరావు, బడుగుల లింగయ్య యాదవ్ కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. ఈ మేరకు బుధవారం న్యూఢిల్లీలో నామ నాయకత్వంలో ఎంపీల బృందం కేంద్ర పర్యావరణ శాఖ అదనపు కార్యదర్శి తన్మయ్ కుమార్ తో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా యాదాద్రి థర్మల్ విద్యుత్ ప్రాజెక్టుకు సంబంధించిన అన్ని అంశాలపై సమగ్రంగా చర్చించి, ప్రత్యేకించి ఒక లేఖ అందజేశారు. రూ.29,965.48 కోట్ల వ్యయంతో నిర్మిస్తున్న ఈ థర్మల్ విద్యుత్ కేంద్రంలో ఇప్పటికే 20వేల కోట్లకు పైగా ఖర్చు చేసి, 64.20 శాతం పనులు పూర్తి చేయడం జరిగిందని, మిగతా పనులు శరవేగంగా జరుగుతున్నాయని ఎంపీలు కేంద్రం దృష్టికి తీసికెళ్ళారు. మిగతా యూనిట్లకు సంబంధించిన అన్ని రకాల పనులు త్వరితగతిన జరుగుతున్నాయని అన్నారు. గతంలో విద్యుత్ ప్రాజెక్టు ప్రాంగణంలో ప్రాజెక్టుకు సంబంధించి ప్రజలతో బహిరంగ విచారణ నిర్వహించగా, పరిసర గ్రామాలకు చెందిన ప్రజలు పెద్ద ఎత్తున హాజరై, ప్రాజెక్టు నిర్మాణాన్ని స్వాగతించి, సంపూర్ణ మద్దతు తెలిపారని ఎంపీల బృందం అదనపు కార్యదర్శికి వివరించింది. ఈ విద్యుత్ ప్రాజెక్టు పూర్తయితే తెలంగాణ రాష్ట్రానికి విద్యుత్ లోటు ఉండదని వివరించారు. మొదటి రెండు యూనిట్లను ఆగస్టు 23 నాటికి, బ్యాలెన్స్ యూనిట్లను మార్చి, 2024 నాటికి పూర్తి చేసేలా తెలంగాణ ప్రభుత్వం అన్ని రకాల చర్యలు తీసుకుందని నామ పేర్కొన్నారు. వీటిని సాధ్యమైనంత త్వరగా పూర్తి చేసేందుకు ముఖ్యమంత్రి కేసీఆర్ అన్ని చర్యలు తీసుకోవడంతో పాటు నిరంతరం పనులను పర్యవేక్షిస్తున్నారని నామ తెలిపారు. ఈ విద్యుత్ ప్రాజెక్టు కోసం తెలంగాణ ప్రజలు వేయి కళ్లతో ఎదురు చూస్తున్నారని, ముఖ్యమంత్రి కేసీఆర్ ఎంతో దూర దృష్టితో ఈ విద్యుత్ ప్రాజెక్టును నిర్మిస్తున్నారని నామ తన్మయ్ కుమార్ కు వివరించారు.

# చందూ క్లిక్‌కి జాతీయ బహుమతి

- **అభినందించిన తుంబూరు దయాకర్ రెడ్డి**

(ఖమ్మం-కెరటం న్యూస్) :

ఖమ్మం మాజీ పార్లమెంటు సభ్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి వ్యక్తిగత ఫొటోగ్రాఫర్ చందూకి జాతీయ స్థాయి పురస్కరం లభించింది. వనపర్తి ఫొటొగ్రఫీ సోసైటీ వారి ఆధ్వర్యంలో పాపికొండల ప్రాంతంలో జాతీయస్థాయి వర్క్ షాప్ నిర్వహించారు. రెండురోజులపాటు జరిగిన ఈ వర్క్ షాప్ లో వివిధ రాష్ట్రాలకు చెందిన 35 మంది ఫొటోగ్రాఫర్లు పాల్గొన్నారు. రెండు తెలుగు రాష్ట్రాల్లో ప్రఖ్యాతి గాంచిన కొమ్ము, కోయ నృత్యాలు, మత్సకారుల జీవనశైలీపై వర్క్ షాప్ జరిగింది. ఈ సందర్భంగా నిర్వహించిన స్పాట్ ఫొటో కాంపిటీషన్ లో చందూ తీసిన చిత్రానికి బంగారు పతకం లభించింది. బండి రాజన్ బాబు మెమోరియల్ గోల్డ్ మెడల్ పేరుతో ఈ బహుమతిని నిర్వాహకులు చందూకి అందజేశారు. ఈ సందర్భంగా ఫొటోగ్రఫీలో ఉత్తమ ప్రతిభ కనబర్చిన చందూని పొంగులేటి క్యాంపు కార్యాలయ ఇంఛార్జీ తుంబూరు దయాకర్ రెడ్డి అభినందించారు.




# రేవంత్‌కు ప్రజల్లో ఆదరణ చూసి ఓర్వలేకే దాడులు

**కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు వడ్డెబోయిన**

(ఖమ్మం-కెరటం న్యూస్) :తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డికి ప్రజల్లో అనూహ్యంగా వస్తున్న ఆదరణ చూసి ఓర్వలేకే అధికార పార్టీ ప్రతినిధులు భౌతిక దాడులకు పాల్పడుతున్నారని ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, మాజీ కార్పొరేటర్, తెలంగాణ ఓబిసి సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు వడ్డెబోయిన నరసింహారావు విమర్శించారు. భూపాలపల్లిలో రేవంత్ పాదయాత్ర చేస్తున్న సమయంలో గండ్ర వెంకట రమణారెడ్డి అనుచరులు కోడిగుడ్లు, టమాటాలతో భౌతిక దాడికి పాల్పడడం అత్యంత హేయమైన చర్య అని దుయ్యబట్టారు. ఒక ప్రతిపక్ష పార్టీ నేతగా పాలక పక్షంపై తన అభిప్రాయాన్ని వ్యక్తం చేసే హక్కు రేవంత్ కు ఉంటుందని గుర్తు చేశారు. రోజు రోజుకు రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వంపై వస్తున్న వ్యతిరేకతపై మాట్లాడుతున్న రేవంత్ ను భౌతికంగా గాయపరచాలని చూడడం అప్రజాస్వామిక విధానమని విమర్శించారు. పాదయాత్ర చేస్తున్న టీపిసిసి అధ్యక్షుడు రేవంత్ రెడ్డికి ప్రజల్లో వస్తున్న అపారమైన ఆదరణను చూసి తట్టుకోలేకే అధికారపక్ష ప్రజా ప్రతినిధులు ఇలా భౌతిక దాడులకు దిగుతున్నారని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీలో పుట్టి, అదే పార్టీలో పెరిగి పెద్దవాడైన గండ్ర తన స్వార్థం కోసం పార్టీ మారి నేడు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పై దాడికి పాల్పడడం ఆయన పతనానికి నిదర్శనమని హితవు పలికారు. తల్లి పాలు తాగి రొమ్ము గుద్దిన చందంగా వ్యవహరించిన గండ్ర భవిష్యత్ రానున్న ఎన్నికల్లో రాజకీయ సమాధి కావడం ఖాయమని జోస్యం చెప్పారు. ఇప్పటికైనా బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఇలాంటి భౌతిక దాడులను మానుకోని పక్షంలో కాంగ్రెస్ కార్యకర్తలు కూడా అదే పద్ధతిలో సమాధానం చెప్పాల్సి వస్తుందని వడ్డెబోయిన హెచ్చరించారు.

# దేశ సంపదను అంబానీ, ఆధానీలకు దోచిపెడుతున్న మోడీ

**కాయ కష్టం చేయకుండ అంభానీ, ఆధానీలు లక్షల కోట్లు ఎట్లా సంపాదించిండ్రు?**

**మోడీ పాలనలో పెరిగిపోతున్న ఆర్థిక అసమానతలు**

**హాథ్ సే హాథ్ జోడో అభియాన్ యాత్రలో ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గా ప్రసాద్**



**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్**

దేశానికి స్వాతంత్ర్యం తీసుకొచ్చిన కాంగ్రెస్ పార్టీ డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ ద్వారా భారత రాజ్యాంగాన్ని రూపొందించకుంటే ఇప్పుడు దేశంలో సామాన్యులు బ్రతికే పరిస్థితి ఉండేది కాదన్నారు. ఈరోజు పాలేరు నియోజకవర్గం కూసుమంచి మండలం ఉడతలగూడెం గ్రామంలో టీపిసిసి సభ్యులు రాయల నాగేశ్వరరావు నిర్వహిస్తున్న హాథ్ సే హాథ్ జోడో యాత్రలో భాగంగా కాంగ్రెస్ శ్రేణులతో కలిసి ఇంటింటికి వెల్లి రాహుల్ గాంధి చేపట్టిన భారత్ జోడో యాత్ర ఉద్దేశ్యాన్ని,విభజన రాజకీయాలతో దేశంలో రాజకీయ లబ్ధి పొందాలని మతం పేరిట



బిజెపి చేస్తున్న దుశ్చర్యలను వివరించారు.ఆనంతరం గ్రామంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ప్రజలను



ఉద్దేశించి ఆయన మాట్లాడారు.

# సామాన్యుల నడ్డి విరిచిన కేంద్రం

**వంట గ్యాస్ పై రూ.50 పెంచడం పట్ల ఆందోళన వ్యక్తం చేసిన మంత్రి పువ్వాడ అజయ్ కుమార్**



**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్**

కేంద్ర ప్రభుత్వం మరో సారి గ్యాస్ ధర రూ.50 పెంచడంతో సామా న్యులు తీవ్ర ఇబ్బందుల ఎపడు తున్నారని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ ఆందోళన వ్యక్తం చేశారు. ఒకవైపు చాలీచాలని జీతాలతో కుటుంబాన్ని నెట్టుకు వస్తుంటే, ఇటు వంట గ్యాస్, నిత్యవసర వస్తువుల ధరలు మరింత భారంగా మారాయని ఆవేదన వ్యక్తం చేశారు. నిత్యావసరం అయిన వంట గ్యాస్ పై మళ్ళీ రూ.50 పెంచి సామాన్యుల నడ్డి వీరిచే కార్యక్రమాన్ని ఎన్ డీ ఏ ప్రభుత్వం చేపట్టిందని, ఇది సరైన చర్యకాదన్నారు. ఎన్ డీ ఏ ప్రభుత్వం ఏర్పడిన నాడు రూ.460 ఉన్న గ్యాస్ సిలిండర్ ధర నేడు రూ.1160 కి తీసుకొచ్చారని, మార్చ్ 8వ తేదిన మహిళా దినోత్సవం ఉందని వారందరికీ బహుమతిగా మోడీ ప్రభుత్వం వారి నడ్డి వీరిచే కార్యక్రమం చేపట్టారని ధ్వజమెత్తారు. గడియకోసారి పెరుగుతున్న గ్యాస్ ధరతో దేశప్రజలకు గుండె దడ వస్తోందని, ప్రధానమంత్రి మోదీ అస్తవ్యస్త ఆర్థిక విధానాలతో వంట గదుల్లో మంట పుట్టిందని, ఇవాళ ప్రపంచంలోనే అత్యధిక రేటుకు వంట గ్యాస్ అమ్ముతున్న ప్రభుత్వంగా ప్రపంచ రికార్డ్ సృష్టించిందని విమర్శించారు.

# అంగన్వాడీ వర్కర్లకు పెంచిన వేతనాలు అమలు చేయాలి

**అంగన్వాడి వర్కర్లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి**

**రిటైర్మెంట్ బెనిఫిట్స్ కల్పించాలి**

**మూడు రోజుల రాష్ట్ర వ్యాప్త సమ్మె ఖమ్మం జిల్లాలో మొదటి రోజు విజయవంతం**

**ఖమ్మం జిల్లాలో పాల్గొన్న యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి జయలక్ష్మి**



**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్**

గత 40 సంలకు పైగా ఐసిడిఎస్ పని చేస్తూ పేద ప్రజలకు సేవలందిస్తున్న అంగన్వాడి వర్కర్లకు కనీస వేతనం, పెన్షన్, ఈఎస్ఐ, ఉద్యోగ భద్రత తదితర చట్టబద్ధ సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో మూడు రోజుల (మార్చి1,2,3) రాష్ట్ర వ్యాప్త సమ్మె ఖమ్మం జిల్లాలో ఘనంగా ప్రారంభమైంది. మూడు రోజుల సమ్మె ని ఖమ్మం జిల్లాలో యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి.జయలక్ష్మి కామేపల్లి ప్రాజెక్టులో పాల్గొని ప్రారంభించారు. ఖమ్మం జిల్లాలో అన్ని ప్రాజెక్టులు వర్కర్లు స్వచ్ఛందంగా సమ్మెలో పాల్గొంటూ సిడిపిఓ కార్యాలయం ముందు జిల్లా వ్యాప్తంగా ప్రదర్శనలు ధర్నాలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి.జయలక్ష్మి మాట్లాడుతూ మన పక్కనే ఉన్న తమిళనాడు, పాండిచ్చేరి రాష్ట్రాల్లో అక్కడి రాష్ట్ర ప్రభుత్వాలు అంగన్వాడీలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించారని తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాల్లో అంగన్వాడీ ఉద్యోగులకు హెల్త్ కార్డులు ఇచ్చారని పశ్చిమ బెంగాల్,కేరళ తదితర రాష్ట్రాల్లో రిటైర్మెంట్ బెనిఫిట్స్, పెన్షన్, పండగ బోనస్ తదితర సౌకర్యాలు కల్పిస్తున్నారని తెలిపారు. మనరాష్ట్రంలో రాష్ట్ర ప్రభుత్వం ఎలాంటి సౌకర్యాలు అంగన్వాడీ ఉద్యోగులకు కల్పించడం లేదు. స్వయంగా ముఖ్యమంత్రి గారే అంగన్వాడీ వర్కర్ పేరును టీచర్స్ గా మార్చారు. కానీ టీచర్లతో సమానంగా వేతనాలు, ఇతర సౌకర్యాలు మాత్రం ప్రభుత్వం ఇవ్వడం లేదు. టీచర్లతో సమానంగా వేతనం తదితర సౌకర్యాలు కల్పించాలని, ప్రగతి భవన్ సమావేశంలో ముఖ్యమంత్రిగారు ఇచ్చిన హామీలు అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు.రిటైర్మెంట్ బెనిఫిట్స్ టీచర్లకు రూ.5 లక్షలు, హెల్పర్లకు రూ.3 లక్షలు ఇవ్వాలని, వేతనంలో సగం పెన్షన్ ఇవ్వాలని అనేక సంరాల నుండి అంగన్వాడీ ఉద్యోగులు రాష్ట్రంలో అడుగుతున్నారు. 2022 మే నెలకు అంగన్వాడీ ఉద్యోగుల 1972 గ్రాట్యుటీ చట్టం వర్తింపజేయాలని సుప్రీం కోర్టు జడ్జిమెంట్ ఇచ్చింది. అయినా తెలంగాణ ప్రభుత్వం వీటిని అమలు చేయడం లేదు. దీనివల్ల వయస్సు పైబడ్డ వాళ్ళు అనేక ఇబ్బందులు పడుతున్నారని వారు పేర్కొన్నారు.2017 నుండి టిఎడిఎలు, ఇంక్రిమెంట్, ఇన్ఛార్జ్ అలవెన్సులు ప్రభుత్వం చెల్లించడం లేదు. 2018లో కేంద్రం పెంచిన వేతనం రాష్ట్ర ప్రభుత్వం ఇంకా చెల్లించడం లేదు. కేంద్రం పెట్టిన పోషన్కర్ యాప్ ఉంది. దీనికి అదనంగా రాష్ట్ర ప్రభుత్వం ఎన్హెచీఎస్ యాప్ ను పెట్టడం వల్ల అంగన్వాడీ ఉద్యోగులకు పని భారం పెరగడంతో పాటు అనేక ఇబ్బందులు ఎదురౌతున్నాయని వారు తెలిపారు. అంగన్వాడి వర్కర్ల సమస్యలు పరిష్కారం చేయకపోతే రానున్న రోజుల్లో రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాన్ని తీవ్రతను చేస్తామని వారు ప్రభుత్వాన్ని హెచ్చరించారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు తుమ్మ విష్ణువర్ధన్,కళ్యాణం వెంకటేశ్వరరావు, యూనియన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు పి.రమ్య, కే.సుధారాద యూనియన్ జిల్లా నాయకులు బి.కోటేశ్వరి, సిఐటియు నాయకులు పి.మోహన్ రావు,సిహెచ్ విటల్, శీలం నరసింహారావు, వీరన్న, సర్వేశ్వరరావు, మురళి, కే నరేందర్, యూనియన్ నాయకులు పాపారాణి, నాగమణి, పద్మ ,స్వరాజ్యం, బేగం, ఉమా,జి.రమా తదితరులు పాల్గొన్నారు.



# రేవంత్ రెడ్డిపై దాడికి భగ్గుమన్న కాంగ్రెస్

**ఖమ్మంలో పెద్ద ఎత్తున నిరసన**

**అధికారం ఎవరి సొత్తూ కాదు**

**రేవంత్ రెడ్డి పై దాడి అమానుషం**

**జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు**

**పువ్వాళ్ళ దుర్గా ప్రసాద్**

**కాంగ్రెస్ ఆధ్వర్యంలో దిష్టి బొమ్మ దహనం**



**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్**

భారత్ జోడో యాత్ర స్పూర్తితో టీపీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి చేపట్టిన హాత్ సే హత్ యాత్ర కు వస్తున్న ప్రజాదరణ చూసి ఓర్వలేకనే టీఆర్ఎస్ అల్లరి ముకలు దాడులకు పాల్పడుతున్నాయని జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గా ప్రసాద్ అన్నారు. జయశంకర్ భూ పాలపల్లి జిల్లాలో రేవంత్ రెడ్డి యాత్రకు భంగం కలిగించేందుకు స్థానిక ఎమ్మెల్యే తన టీఆర్ఎస్ రౌడీలతో దాడులు చేయిస్తున్నారని మండిపడ్డారు. ఇందుకు నిరసనగా బుధవారం ఖమ్మం నగరంలోని పాత బస్టాండ్ సెంటర్ లో కె సి ఆర్ దిష్టి బొమ్మ దహనం చేశారు. అనంతరం ఆయన మీడియతో మాట్లాడుతూ...అధికారం ఉందని దాడులకు చేయడం సిగ్గు మాలిన చర్య అని అన్నారు. అధికారం ఎవరి సొత్తూ కాదని హితవు పలికారు. అధికారం ఉంటే అభివృద్ధి చేయాలి కానీ దాడులు చేయించడం ఏంటని ప్రశ్నించారు.యావత్ దేశం మార్పు కోరుకుంటుందని అటు కేంద్రంలో ఇటు రాష్ట్రంలో రానున్నది కాంగ్రెస్ ప్రభుత్వమే అని ఆశాభావం వ్యక్తం చేశారు.ప్రజాస్వామ్యంలో ప్రజా సమస్యలపై ప్రశ్నించడం తప్పు గా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు.ఎవరెన్ని దాడులు చేసిన మడమ తిప్పే సంస్కృతి కాంగ్రెస్ నాయకులకు కార్యకర్తలకు లేదని సమస్య ఉన్నచోటే ఎదురోడ్డి పోరాడుతామని హెచ్చరించారు.కాంగ్రెస్ పై టొమాటో, చెప్పులు కాదు మానవ బాంబ్ లతో దాడి చేసినా ప్రజా సమస్యలపై పోరాటం ఆపదని ఈ సంస్కృతి దివంగత నేత మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ నుండి నేర్చుకున్నామని తెలిపారు.అనంతరం నగర కాంగ్రెస్ అధ్యక్షులు ఖమ్మం నియోజకవర్గ పి సి సి సభ్యులు మహ్మద్ జావేద్,పాలేరు నియోజకవర్గ పి సి సి సభ్యులు రాయల నాగేశ్వరావులు మాట్లాడుతూ ఇటువంటి దాడులు పునరావృతం అయితే బి ఆర్ ఎస్ ప్రభుత్వం తగిన మూల్యం చెల్లించుకోవలసి వస్తుందని హెచరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య, జిల్లా కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు మొక్కా శేఖర్ గౌడ్,నగర కాంగ్రెస్ కార్పొరేటర్ దుద్దుకూరి వెంకటేశ్వర్లు,నగర మైనారిటీ,ఓ బి సి సెల్ అధ్యక్షులు షేక్ అబ్బాస్ బేగ్,బాణాల లక్ష్మణ్,జిల్లా మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు ఏలూరి రజని,నగర మహిళా కాంగ్రెస్ నాయకులు పుష్ప,భూక్యా బాలాజీ,జిల్లా ఓ బి సి సెల్ నాయకులు బోయినపల్లి వేణు,నగర కాంగ్రెస్ నాయకులు సంపటం నరసింహారావు,పూర్ణ, శంకర్ నాయక్,గడ్డం వెంకటయ్య,తవిడబోయిన రవి,నూకారపు వెంకటేశ్వేరారావు, జహీర్, ,వాసిమ్, మహామూద్, గౌస్, ముజాహిద్దీన్, బచ్చలకూర నాగరాజు, జెరరిపోతుల అంజనీకుమార్, మోహన్, గాదర్ బాబు, యడవల్లి నాగరాజు, నగేష్, రియాజ్, కళ్యాణ్, పేరం యశ్వంత్, సాయి, హరి నాయక్ తదితర నాయకులు పాల్గొన్నారు.



# విద్యార్థులను చంపుతున్న కార్పోరేట్ శ్రీచైతన్య

**-శ్రీచైతన్య యాజమాన్యం బిఎస్ రావు పై హత్య కేసులు నమోదు చేయాలి.**

**-విద్యార్థులను హించించి కులం పేరుతో దాడి చేసిన ప్రిన్సిపాల్, వైస్ ప్రిన్సిపాల్ ను కఠినంగా శిక్షించాలని**

**“ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో తెలంగాణ ఇంటర్ బోర్డు ముట్టడి”**

**అక్రమ అరెస్టులు.**



హైదరాబాద్ బ్యూరో, కెరటం న్యూస్

కార్పోరేట్ శ్రీచైతన్య విద్యాసంస్థలలో తమ ర్యాంకులు, మార్కులు కోసం విద్యార్థులను తీవ్ర ఒత్తిడి పెంచి ,చదవకుంటే తీవ్రంగా వేధించి, కులం పేరుతో తిట్టి కోట్టి ఆత్మహత్య చేసుకునే లాగా వ్యవరించిన నార్సింగి శ్రీచైతన్య కళాశాల యాజమాన్యం బిఎస్ రావు,డైరక్టర్ శ్రీధర్ ,ఎజీఎంల పై హత్య కేసులు నమోదు చేయాలని, కులం పేరుతో వేధింపులు గురి చేసి ఇంటర్ మొదటి సంవత్సరం చదువుతున్న విద్యార్థి సాత్విక్ ఆత్మహత్యకు కారకులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ వారి కుటంంబాని ఆదుకోవాలని, శ్రీచైతన్య కళాశాలలపై చర్యలు తీసుకోవాలని, అనుమతులు లేని క్యాంపస్ లను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో తెలంగాణ ఇంటర్ బోర్డు కమిషనర్ కార్యాలయం ముట్టడి చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి టి.నాగరాజు మాట్లడుతూ కార్పోరేట్ విద్యాసంస్థలలో పరీక్షలు సమయం దగ్గరకు రాగానే తమ ర్యాంకులు కోసం విద్యార్థులను తీవ్రంగా వేధింపులు గురి చేస్తున్నారని, ఇదే శ్రీచైతన్య విద్యాసంస్థ విద్యార్థిని గత నెలలో ఫిర్జాదిగూడలో ఆత్మహత్య చేసుకోని చనిపోయిందని మళ్ళీ ఇది రెండవ ఘటన అని అన్నారు. ఇంత జరుగుతున్న ప్రభుత్వం కమిటీలు వేశామని కాలయాపన చేస్తుంది తప్ప ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదు. ప్రిన్సిపాల్ కృష్ణా రెడ్డి కులం పేరుతో దూషించి,తీవ్రంగా విద్యార్థి సాత్విక్ పై దాడి చేసి బెదిరింపులు గురి చేశారని కృష్ణారెడ్డి మరియు వైస్ ప్రిన్సిపల్ పై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నాం. ఇంటర్ బోర్డు పరివేక్షణ లోపం కారణంగా ఇలాంటి ఘటనలు జరుగుతున్నాయి. ఇరుకుగదులు, సరైన ఆహారం పెట్టకుండా రోజుకు 15 - 16 గంటలు చదివిస్తూ తీవ్రమైన ఒత్తిడి గురిచేస్తున్నారని అన్నారు.తక్షణమే శ్రీచైతన్య యాజమాన్యం పై హత్యకేసులు నమోదు చేయాలని డిమాండ్ చేస్తున్నామని అన్నారు. కార్పోరేట్ కళాశాలలు ఫీజుల దోపిడీ చేస్తూ విద్యార్థులను మానసికంగా వేధింపులు గురి చేస్తున్నారని, ఇంటర్ బోర్డ్, ప్రభుత్వం చోద్యం చూస్తుంది తప్ప సరైన చర్యలు చేపట్టడం లేదు అన్ని అన్నారు.వారి కుటుంబాలకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఇంటర్ కార్యలయం ముందు ధర్నా అనంతరం లోపలికి వెళ్ళేందుకు యత్నించిన విద్యార్థి నాయకులను పోలీసులు అక్రమంగా అరెస్టు చేశారు. తీవ్ర తోపులాట విద్యార్థి నాయకులకు, పోలీసులు మధ్య జరిగింది. అనంతరం బలవంతంగా అరెస్టు చేసి బేగం బజార్ పోలీసు స్టేషన్ కు తరిలించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ హైదరాబాద్ జిల్లా కార్యదర్శి కె అశోక్ రెడ్డి, జిల్లా అధ్యక్షుడు లెనిన్ గువేరా, ఉపాధ్యాక్షులు శ్రీమాన్, నాగేందర్, సునీల్ జిల్లా నాయకులు శివ, వాసు, శ్రీరామ్, సాయి కిరణ్, నిఖిల్, వెంకట్, లిఖిత్ పాల్గొన్నారు.





# కాలం చెక్కిన.. ఖమ్మం మార్కెట్ కమిటీ డైరెక్టర్ వంకాయలపాటి లచ్చయ్య

ఖమ్మం బ్యూరో, చింతకాని, కెరటం న్యూస్ ప్రతినిధి

ఉన్న ఊరు కన్నతల్లి అని భావించే వ్యక్తి ఆయన... నూనూగు మీసాల వయసులో తన గ్రామంకోసం ఏదో ఒకమంచి పనిచేయాలన్న దృఢమైన ఆశయాన్ని గుండె లోతుల్లో పదిల పరుచుకున్న కర్మయోగి.. చిరుప్రాయంలోనే ఓ కమ్యూనిస్టుపార్టీకి చెందిన విద్యార్థి ఉద్యమం లో చురుకుగా పనిచేసి కమ్యూనిజంలోని గొప్ప తనాన్ని తనువంతా నింపుకుని తాను ఏ పార్టీ లో ఉన్నప్పటికీ ఎదుటి వారికి సాయం అందించాలన్న తపన ఆయనది.. విధిరా తే తుదిరాత కాదని తన రాతను తానే మార్చుకుని నవలోక ఆవిష్కరణకు తపించాడు.. ఆత్మ విశ్వాసంతో నవజీవన బృందావనం నిర్మాణం చేశాడు.. ఇష్టమైన చదువును వదిలుకుని వ్యవసాయంవైపు అడుగులు వేశాడు... వ్యవసాయం చేస్తూనే అన్న నందమూరి తారక రాము నిపై ఉన్న కొండం త అభిమానంతో ఏకంగా ఒక సినిమా థియేటర్‌నే నిర్మాణం చేసి ఈ ప్రాంత ప్రజలకు విశ్వ విఖ్యాత నటసార్వభౌముని సినిమాలను చూపించి, ప్రేక్షకుల కండ్లల్లో ఆనందం చూసి మురిసి పోయాడు.. అనుక్షణం గ్రామాభివృద్ధికై పాటుపడాలని తపించేవాడు.. ఎన్ని కష్టాలు వచ్చినా ఇష్టమైన పసుపు జెండాను వీడని ఆయన చిట్ట చివరికి ప్రత్యర్థి పార్టీల వెన్ను పోటు రాజకీయా లకు మనసు చలించిపోయి వారిని ఎదుర్కొనేందుకు గాను టీడీపీకి గుడ్‌బై చెప్పి ఎంపీ నామ నాగేశ్వరరావుతో పాటు టీఆర్ఎస్ గూటికి చేరారు.. తాజాగా మధిర నియో జకవర్గ ఇంచార్జీ, జడ్పీ చైర్మన్ లింగాల కమల్‌రాజు అండతో సాధారణ ఓ గ్రామ రేషన్ డీలర్ నుండి తెలంగాణ రాష్ట్రం లోనే రెండో అతిపెద్ద వ్యవసాయ మార్కెట్‌గా చెప్పుకునే ఖమ్మం ఏఎంసీకి డైరెక్టర్‌గా నామినేట్ అయ్యారు. ఇంతకూ ఈయన ఎవరనేగా మీ సందేహం.. ఖమ్మం జిల్లా చింతకాని మండలం నాగులవంచ గ్రామానికి చెందిన రేషన్ డీలర్, నాగుల వంచ సొసైటీ డైరెక్టర్, ఖమ్మం ఏఎంసీ డైరెక్టర్ వంకాయల పాటి వెంకట లచ్చయ్య గురించే ఈ కథనం..

ఆత్మవిశ్వాసమే ఆయన బలం..

వెన్నుపోట్లు, కష్టాలు, కడగండ్లు ఎదుర్కొన్న నవయుగ అభిమన్యుడు

అన్న ఎన్టీఆర్‌పై కొండంత అభిమానం

ఆయనపై మక్కువతో ఏకంగా సినిమా థియేటర్ నిర్మాణం

గ్రామం భవితకు మార్గం వెతికిన మార్గదర్శి

అనివార్య కారణాలతో కన్నతల్లి లాంటి పసుపు జెండాను వదిలి గులాబీ గూటికి

జడ్పీ చైర్మన్ కమలన్న అండతో పడిలేచిన కెరటంలా ముందుకు

**ఇంతకూ ఎవరీ వంకాయలపాటి లచ్చయ్య...**

నాగులవంచ గ్రామానికి చెందిన వంకాయలపాటి వెంకయ్య, గౌరమ్మ దంపతుల నలుగురు సంతానం (దాసయ్య, వెంకటలచ్చయ్య, బ్రహ్మం, గోపాలరావు)లో రెండో కుమారుడు వంకాయలపాటి వెంకట లచ్చయ్య. ఒకటో తరగతి నుండి 10తరగతి వరకూ స్థానికంగా నాగులవంచలోనే విద్యాభ్యాసం చేసినా ఇంటర్(సీఈసీ) మాత్రం మధిరలోని ప్రభుత్వ జూనియర్ కాలేజీలో చేశారు. తన ప్రాథమిక, హైస్కూల్ విద్య చదివే రోజుల్లో లచ్చయ్య కబడ్డీ, వాలీబాల్, ఖోఖో, బాల్ బ్యాడ్‌మెంటెన్, తదితర క్రీడల్లో రాణించాడు. ఎనిమిదో తరగతి చదువుతున్న రోజుల్లోనే చింతకాని నుండి ముగ్గురు, రఘునాథపాలెం నుండి ముగ్గురు, నాగులవంచ నుండి ముగ్గురేసి క్రీడాకారులతో కలిసి మొత్తం 9మందితో కూడిన ఖోఖో ఉమ్మడి రాష్ట్ర జట్టుకు ఎంపికై తనలోని క్రీడానైపుణ్యాన్ని చాటుకున్నాడు. ఇంటర్ చదువుతున్న రోజుల్లోనే చదువుపై ఎంతో ఇష్టమున్నా అనివార్య కారణాలతో చదువుల తల్లి సరస్వతిని వదిలి

వ్యవసాయంవైపు అడుగులు వేయాల్సిన పరిస్థితి వచ్చింది. 1979వరకూ ఇంటి పట్టున ఉండి వ్యవసాయం చేశారు. లచ్చయ్యకు సతీమణి అంజలి, కూతుళ్లు రమాదేవి, రజిని ఉన్నారు. కూతురు రమాదేవి భర్త రామారావు ప్రస్తుతం గుజరాత్‌లో ఉద్యోగం చేస్తుండగా, చిన్న కుమార్తె రజిని భర్త కామినేని నరేష్ బిల్డర్‌గా పనిచేస్తున్నారు.

## ఎన్టీఆర్‌పై మక్కువతో ఏకంగా సినిమా థియేటరే నిర్మాణం...

నూనూగు మీసాల వయసులోనే ఎన్టీఆర్ అంటే ఎంతో ఇష్టపడే లచ్చయ్య తనకు దైవంలా భావించే ఎన్టీఆర్ సినిమాలను తన ప్రాంత ప్రజలకు చూపించేందుకు ఏకంగా తన ఇంటి ఆవరణలో పెద్ద సినిమా హాల్ నిర్మించాడు. 1979లో నాడు తెలంగాణ ప్రాంతీయ బోర్డుకు చైర్మన్‌గా ఉన్న ఎమ్మెల్యే కీసర అనంతరెడ్డి, ప్రస్తుత అపోలో హాస్పిటల్ డైరెక్టర్ గడ్డం ఉపెందర్‌రెడ్డిని పిలిపించి సినిమా థియేటర్‌కు శంకుస్థాపన చేయించి, అనతి కాలంలోనే నిర్మాణం పూర్తిచేశారు. 1984లో సినిమా థియేటర్ పూర్తిస్థాయిలో ప్రదర్శనకు సిద్ధం చేశారు. తనకిష్టమైన ఎన్టీఆర్ సినిమా భీష్మ చిత్రాన్ని మొట్టమొదటి సారిగా ప్రదర్శించి, ప్రేక్షకులు కేరింతలు కొడుతూ సినిమా చూస్తుంటే తానెంతో ఉప్పొంగిపోయాడు. అన్నగారిపై ప్రేమను ఈ విధంగా చాటుకున్నారు. ఆ తరువాత ఏకదాటిగా 18సంవత్సరాల పాటు 2002వరకూ సినిమా థియేటర్‌ను నిర్వహించారు. మారిన కాలక్రమంలో భాగంగా టీవీలు, ప్రసార మాధ్యమాలు ప్రజలకు అందుబాటులోకి రావడంతో అనివార్యంగా సినిమా థియేటర్ల నిర్వహణ భారంగా మారడంతో చిత్ర ప్రదర్శనను నిలిపివేశారు.

## పసుపు జెండా అంటే ప్రాణం...

ఊహ తెలిసిన నాటినుండే ఎన్టీఆర్‌కు వీరాభిమానిగా పేరుతెచ్చుకున్న లచ్చయ్య ఆ ఇష్టంతోనే 1983లో టీడీపీ ఆవిర్భావం నుండే పసుపు జెండాను భుజానికెత్తుకున్నారు. నాటినుండి ఎన్ని కష్టాలు, అవాంతరాలు, ఇబ్బందులు ఎదురైనా టీడీపీ జెండాను కిందకు దించలేదు. సరికదా నాగులవంచ, సీతంపేట, చిన్నమండవ, పాతర్లపాడుతో పాటు మండలంలోని వివిధ ప్రాంతాల్లో తన శక్తి మేరకు పసుపు జెండాను అందరికీ పరిచయం చేసి పార్టీని పెంచారు. ఈ క్రమంలోనే టీడీపీ ఆవిర్భావం రోజుల్లోనే చింతకాని మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులుగా 1986 నుండి 1989వరకూ పనిచేసి పార్టీని మండలంలో అగ్రస్థానంలో నిలిపారు. అదే సమయంలో గ్రామంలో గాంధీయువక మండలిని స్థాపించి తన అభ్యుదయ భావాలతో గ్రామాభివృద్ధికి పునాదులు వేశారు. యువతను ఏకం చేసి ముందుకు నడిపారు. కాకతీయ యూనివర్సిటీ వైస్ చాన్స్‌లర్, నాగులవంచ గ్రామానికి చెందిన ఎల్లంపల్లి వైకుంఠం సూచన మేరకు వంకాయలపాటి లచ్చయ్య, తన్నీరు పాపయ్య, దేశబోయిన మంగారావు, కొల్లి బాలకృష్ణ, వంకాయలపాటి శ్రీనివాసరావు,, తదితరుల సారధ్యంలో యువత శ్రమశక్తితో ఖమ్మం, నాగులవంచ మెయిన్ రోడ్డుకు మోక్షం కలిగించారు. ఒక సందర్భంలో నాటి రోజుల్లో ఖమ్మం నుండి సరైన రోడ్డు మార్గంలేక జగన్నాథపురం గ్రామం వద్ద ఉన్న వాగు దగ్గరనుండి నాగులవంచ వరకూ మెయిన్ రోడ్‌కు మరమ్మతులు చేసేందుకు గ్రామంలోని యువతను, ఔత్సాహికులను, చిన్నాపెద్ద తేడాలేకుండా స్వచ్ఛందంగా కదిలించి రైతులకు చెందిన ట్రాక్టర్లతో ఏకంగా నెలరోజుల పాటు రహదారిని బాగుచేయించారు. వీరి కష్టం చూసిన నాటి జిల్లా ప్రతినిధులు, ఉన్నతాధికారులు ఆర్టీసీ బస్ సౌకర్యం కల్పించారంటే అతిశయోక్తి కాదు.







యువకమండలి స్థాపించి..యువతను ఏకం చేసి..

అభ్యుదయ భావాలను పుణికిపుచ్చుకున్న లచ్చయ్య తొలుత గ్రామంలో గాంధీ యువక మండలిని స్థాపించారు. అందులో వివిధ సామాజిక వర్గాలకు చెందిన యువత సామినేని అప్పారావు, నెల్లూరి లక్ష్మయ్య, తుమ్మలపల్లి మాధవరావు, అనగాని కృష్ణ, తదితరులతో కలిసి గ్రామంలో క్రీడలు, కల్చరల్ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సమయంలోనే గ్రామానికి ఒక డీలర్ షాపు రావడం అది కూడా లచ్చయ్యకే లభించడంతో చౌకదుకాణంపై వచ్చే కమీషన్‌లో యువక మండలి సభ్యులు తలో రూ.150లు తీసుకుని మిగతా డబ్బులు గ్రామంకోసం ఖర్చుచేసేవారు. అనంతరం చిన్నచిన్న పనులకు కాంట్రాక్టర్‌గానూ పనిచేశారు. ఈ క్రమంలోనే తన అనుచరుడు అనగాని కృష్ణను టీడీపీ తరపున పోటీచేయించడంతో చింతకాని ఎంపీపీగా ఏకంగా 2300 ఓట్ల తేడాతో విజయం సాధించారు. దీంతో చింతకాని మండలంలో పసుపు జెండా రెపరెపలాడేలా చేశారు.

## రాజకీయంగా వెన్నుపోట్లు, ఆటుపోట్లు..

తెల్లని మల్లెపువ్వులాంటి స్వచ్ఛమైన మనసున్న లచ్చయ్య తనకు ఎదురైన కుళ్లు రాజకీయాల్లో చాలా సార్లు నలిగిపోయారు. రాజకీయంగా వెన్నుపోట్లు, ఆటుపోట్లు ఎదురైనప్పుడు ఆత్మవిశ్వాసంతో ముందడుగు వేశారు. పట్టుదలతో టీడీపీని మండలంలో అంతకంతకూ పెరిగేలా కృషిచేశారు. తన శత్రువులు కుట్రలు పన్నుతున్నా మండిన కొవ్వొత్తి మనది కానట్టే గడిచిన కాలాన్ని తలచుకుంటూ కూర్చోకుండా ఎత్తుకు పైఎత్తులు వేస్తూ క్యాడర్‌ను ముందుకు నడిపారు. 2014లో తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన సమయంలో తన అనుచరులు, సహచరులు అంతా గులాబీ గూటికి చేరుతున్నా టీడీపీపై ఉన్న అభిమానంతో తాను మాత్రం పసుపు జెండా నీడలోనే కొనసాగారు. ఊహ తెలిసిన నాడు పట్టుకున్న టీడీపీ జెండాను ఒకా నొక సందర్భంలో తప్పని పరిస్థితుల్లో పసుపు జెండాను వీడక తప్పలేదు. ప్రస్తుత ఖమ్మం ఎంపీ నామ నాగేశ్వరరావుతో కలసి గులాబీ గూటికి చేరారు. అంతకు ముందు టీడీపీలో ఉన్న సమయంలో సీపీఐ(ఎం), వైసీపీ ఒక జట్టుగా, కాంగ్రెస్, సీపీఐ మరో జట్టుగా చింతకాని జడ్పీటీసీ ఎన్నికల్లో పోటీ చేసిన సమయంలో తానొక్కడే టీడీపీ తరపున తన సతీమణి అంజలిని పోటీలో ఉంచి ఏకంగా 9,300ఓట్లు సాధించి స్వల్ప ఓట్ల తేడాతో జడ్పీటీసీ పదవిని కోల్పోయారు. అక్కడ కూడా వెన్నుపోటు రాజకీయాలే తనను ఓటమి పాలు చేశాయని అన్నారు. టీఆర్ఎస్‌లోకి వచ్చిన అనంతరం కూడా 2019లో జరిగిన నాగులవంచ పంచాయతీ ఎన్నికల్లోనూ టీఆర్ఎస్ తరపున సింగిల్‌గా పోటీచేసి అతికొద్ది ఓట్ల తేడాతో గెలుపు వాకిట ఓటమి చెందారు.

## కమలన్న అండతో పడిలేచిన కెరటంలా ముందుకు..

తన రాజకీయ ప్రస్థానంలో ఎన్నో ఆటుపోట్లు, వెన్నుపోట్లు ఎదుర్కొన్న వంకాయలపాటి లచ్చయ్యకు ఎట్టకేలకు జడ్పీ చైర్మన్ లింగాల కమల్‌రాజు మంచి బ్రేక్ ఇచ్చారు. పార్టీ అంటే ఎంతో నిబద్ధతగా పనిచేసే లచ్చయ్యకు జడ్పీ చైర్మన్ కమల్‌రాజు తెలంగాణ రాష్ట్రంలోనే రెండో అతిపెద్ద వ్యవసాయ మార్కెట్‌గా చెప్పుకునే ఖమ్మం ఏఎంసీకి డైరెక్టర్‌గా మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ అండతో నామినేట్ చేశారు. దీంతో అప్పటికే నాగులవంచ గ్రామ సొసైటీ చైర్మన్‌గా పనిచేస్తున్న వంకాయలపాటి లచ్చయ్య, ఫిబ్రవరి మొదటి తేదీన వ్యవసాయ, మార్కెటింగ్ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి, రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ సమక్షంలో డా. దోరెపల్లి శ్వేత చైర్‌పర్సన్, జావీద్ వైస్ చైర్మన్ ప్రమాణ స్వీకారం చేసిన రోజున డైరెక్టర్‌గా లచ్చయ్య ప్రమాణ స్వీకారం చేసి రైతుబిడ్డకు దక్కిన సత్కారమని భావించారు.